బుద్ధునికొండపై వేడుకలకు హైకోర్టు అనుమతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఈనెల 2న బుద్ధునికొండపై 'అశోక విజయదశమి-డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ధమ్మ దీక్షా దినం' వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్టు పిటిఎం శివప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుద్ధుడి విగ్రహం ధ్వంసం చేయడంపై కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా బుద్ధునికొండపైకి ఎవరూ వెళ్లకుండా పోలీసులు, రెవెన్యూ అధికారులు ఆంక్షలు విధించిన నేపథ్యంలో జులై 2 నుంచి బుద్ధునికొండపైన భగవాన్ బుద్ధుని పూజలు పూర్తిగా ఆగిపోయాయని పేర్కొన్నారు. పూజలకు, పండుగలకు అనుమతి ఇవ్వాలని పదేపదే కోరినా స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో హైకోర్టును ఆశ్రయించామని తెలిపారు. హైకోర్టు బుద్ధునికొండలో పూజలకు, అక్టోబర్ 2న అశోక విజయదశమి-డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ధమ్మ దీక్షా దినం వేడుకలకు అనుమతినిచ్చిందని తెలిపారు. ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, తగు చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశాలిచ్చిందని పేర్కొన్నారు. వేడుకల నిర్వహణకు పోలీసులు, రెవెన్యూ అధికారులు తగు రీతిన సహకరించాలని కోరారు.

తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-చిన్నమండెం

జిల్లాలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని దేవగుడిపల్లెలోని కస్తూర్బా గురుకుల పాఠశాల విద్యార్థులు, ప్రజల తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని నూతన బోర్ వేయించి, మోటార్ బిగించిన మంచినీటి బోరును మంత్రి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారని తెలిపారు. దేవగుడిపల్లె గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామంలో నూతన బోరు వేసి మోటార్ బిగించామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో నీటి సమస్య పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టారని తెలిపారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని గ్రామ ప్రజలు గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నమండెం : మంచినీటి బోరును ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి : బాధితుడికి చెక్కును అందజేస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

పేదలకు వరం సిఎం సహాయనిధి

రాయచోటి: సిఎంరిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 92 మంది లబ్ధిదారులు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.72 లక్షలు విలువైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుండి రూ.5.32 కోట్ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. నిరుపేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. చెక్కులు పంపిణీ సందర్భంగా వైద్య సాయం అందుకున్న రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వారి యోగక్షేమాలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎపిఐఐసి డైరెక్టర్ కొండా భాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అనంపల్లి రాంప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, అర్చన విద్యా సంస్థల అధినేత పి.మదన్ మోహన్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ మహిళా కార్యదర్శి, బిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లూరు సునీత పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఓటును కాపాడుకుందాం, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందామని పిసిసి అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ సర్కిల్ వద్ద ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అవమానపరుస్తూ ప్రజల ఓటు హక్కును దోచుకుంటోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను ప్రశ్నిస్తున్న వారి ఓట్లను గల్లంతు చేస్తూ లేని వారి ఓట్లను జాబితాలోకి ఎక్కించి దొంగ ఓట్లతో మూడోసారి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. దీనిని అరికట్టడానికి కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ చేస్తున్న ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేయడం హర్షణీయమన్నారు. ఉద్దేశ పూర్వకంగా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్న అధికారులు, ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15 నుంచి అక్టోబర్ 15 వరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమానికి ప్రజలు మద్దతు తెలిపి భాగస్వాములు కావాలని, తమ ఓటు హక్కును కాపాడుకుంటూబిజెపి అరాచకాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బిజెపి అనుసరిస్తున్న ఓటు చోరీతో ప్రజల రాజ్యాంగ హక్కులు కాలరాయబడు తున్నాయని విమర్శించారు. ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ, తనకు అనుకూలమైన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకుంటోందని దుయ్యబట్టారు. దీనిని ప్రజలు క్షమించరని, దీనికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. దేశంలో ఓటర్ల జాబితాలో స్పష్టమైన ఫోటోలతో ఓటరు వివరాలు ఉండాలని, ఎన్నికల ముందు ఓటరు జాబితాలో చేసే మార్పులు చేర్పులకు సంబంధించిన పూర్తి వివరాలను బహిరంగంగా ఉంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు మీనా కుమారి, నిమ్మనపల్లె పార్టీ అధ్యక్షులు ముబారక్, టౌన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహబూబ్ పీర్, నాగరాజు, పాలేటి, రాజశేఖర్ నాయక్, భాను, సోమశేఖర్, కరామత్ బాషా, సీటీఎం రవి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఓటు చోరీ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

రాయచోటి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గద్దె దిగాలని డిసిసి జిల్లా అధ్యక్షులు గాజులు భాస్కర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓట్ల జాబితా అవకతవకలపై విస్తృత స్థాయిలో సంతకాల సేకరణ ఉద్యమం పట్టణంలో నేతాజీ సర్కిల్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగ ఓట్లతో మూడోసారి గద్దెనెక్కిన నరేంద్రమోదీ గద్దె దిగాలన్నారు. ఉద్దేశపూర్వకంగా ఓట్ల తొలగింపునకు పాల్పడిన అధికారులు, ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పఠాన్ మన్సూర్ అలీఖాన్ మాట్లాడుతూ బిజెపి అవకతవకలకు పాల్పడి ఓటర్ల జాబితాలో లేని ఓట్లను చూపించి, నిజమైన ఓటర్లను తొలగించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసిందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతి పౌరుడికి ఓటు ఒక హక్కు అని, ఆహక్కును కాపాడడం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం అని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. ఉద్యమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సంతకాలు చేశారు. కార్యక్రమంలో డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ జిల్లా ఉపాధ్యక్షులు దర్బార్‌బాష, చెన్నకృష్ణ, చిన్నమండెం, లక్కిరెడ్డిపల్లె, చిన్నమండెం మండలాల అధ్యక్షులు షబ్బీర్, నాగార్జున, సల్మాన్, మీయాజాన్ పాల్గొన్నారు.

వైద్య విద్య ప్రయివేటీకరణ దారుణం

- నల్లబ్యాడ్జీలతో వైసిపి నాయకుల నిరసన

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరణ చేయడం దారుణమని వైసిపి దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. కార్యక్రమానికి జిల్లా నలుమూలలనుంచి వైఎస్ఆర్‌సిపి దళిత శ్రేణులు పెద్దఎత్తున హాజరయ్యారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ, దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, అమరావతిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం, పార్కును ప్రయివేట్‌కు అప్పగించడం వంటి సమస్యలపై దళిత నాయకులు కదం తొక్కారు. రాయచోటి పట్టణంలోని మాసాపేట వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వైసిపి ఎస్‌సి విభాగపు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ ద్వారా సామాన్యులు, పేదలు, మధ్యతరగతి వర్గాల ప్రజలు, వారి పిల్లలు ఎక్కువగా నష్టపోతారని పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా కార్యక్రమంలో వైసిపి ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు కమలాకర్, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శులు చుక్కా అంజనప్ప, దండు గోపి, మారుతీ, హరి, రవీంద్ర, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎల్లప్ప, నరేష్ కుమార్, మాజీ ఎంపిటిసి సగినాల శివ శంకర్, లోకేష్, నాగసుబ్బయ్య, జయరామచంద్రయ్య, ప్రసాద్, నాగమణి, రెడ్డయ్య, రాజ్ కుమార్, అంకె ఆంజనేయులు, పెంచలయ్య, రాజన్న, గంగులయ్య, రెడ్డయ్య, అశోక్, రామ్మోహన్, దళిత నేతలు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- డిఎంహెచ్‌ఒ డాక్టర్ లక్ష్మీనరసయ్య

సిబ్బందితో మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ లక్ష్మీనరసయ్య

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్‌ఒ డాక్టర్ లక్ష్మీనరసయ్య తెలిపారు. మంగళవారం ప్రభుత్వ ఆస్పత్రిలోని పిపి యూనిట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా రిజిస్టర్లను పరిశీలించి, యూనిట్‌లో జరుగుతున్న ఆరోగ్య కార్యక్రమాలను సమీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్, డయేరియా వంటి వ్యాధుల నివారణకు శుభ్రత పాటించాలని, తాగునీటిని మరిగించి వాడా లని, దోమల వ్యాప్తిని అరికట్టాలని వివరించారు. అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఉచిత వైద్య సేవలు, మందులు తీసుకుని, అవసరమైన పరీ క్షలను చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, కేసులు వెలుగులోకి వచ్చిన వెంటనే తక్షణమే స్పందించాలని ఆదేశిం చారు. ప్రజారోగ్య పరిరక్షణలో సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమని, సమయానికి చర్యలు తీసుకోవడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చునని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతంగా అధిగ మించాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్, టిబి సూపర్‌వైజర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకటరామయ్య

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకట్రామయ్య

ప్రజాశక్తి-సుండుపల్లి: గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలలుగా పెండింగ్‌లో వేతనాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకట్రామయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.సురేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం పంచాయతీ కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ సుండుపల్లి జనాభా కనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని కోరారు. కార్మికులకు కొబ్బరినూనె, చెప్పులు, టోపీలు, మాస్కులు, గ్లౌజులు, యూనిఫామ్ ఇవ్వాలన్నారు. పారిశుధ్య నిర్వహ ణకు కార్మికులకు నాణ్యమైన పనిముట్లు అందించాలన్నారు. కేవలం 22 మందితో పనిచే యించడం వలన వారి మీద తీవ్ర పనిబారం ఉందన్నారు. ఇఎస్‌ఐ, పిఎఫ్ అమలు చేయాలని కోరారు.నాణ్యమైన పనిముట్లు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ సంఘం మండలం నాయకులు ఓబులేసు, శరమంద, రాజబాబు, కృష్ణయ్య, వెంకటయ్య, ఓబుళమ్మ, యల్లమ్మ, రాజమ్మ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఎస్‌పి ధీరజ్

ప్రజాశక్తి-రాయచోటి టౌన్: రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి మంగళవారం పట్టణంలోని స్టేట్ గెస్ట్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు ముఖ్య అంశాలపై చర్చించారు. జిల్లాలో శాంతి భద్రతలను బలోపేతం చేయడం, నేరాల నిరోధక చర్యలు, ప్రజలకు తక్షణ న్యాయం అందించేందుకు పోలీసులు చేపడుతున్న చర్యలను ఎస్‌పి మంత్రికి వివరించారు. ముఖ్యంగా రవాణా భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, మైనర్ డ్రైవింగ్ నియంత్రణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించే దిశగా పోలీసు శాఖ తరపున సహకారం అందించనున్నట్లు తెలిపారు. క్రీడల ద్వారా యువతను మాదకద్రవ్యాలు, అక్రమ కార్యకలాపాల నుండి దూరంగా ఉంచడం, సానుకూల దిశగా మలచడం అవసరమని సూచించారు. ఈ సందరక్భంగా మంత్రి పోలీసు శాఖ చేస్తున్న కృషిని అభినందించారు. ప్రజా సేవలో పోలీసులు చూపిస్తున్న కట్టుబాటు ప్రశంసనీయమని పేర్కొన్నారు. రవాణా శాఖ తరపున అవసరమైన సహకారం అందిస్తామని, భవిష్యత్తులో యువజన, క్రీడల రంగంలో కూడా సమన్వయం కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి మొక్కను అందజేస్తున్న ఎస్‌పి ధీరజ్

కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్ : 'చింతల'

డిజిటల్ బుక్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వైసిపి కార్యకర్తలకు అండగా నిలిచేందుకే మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్‌ను ఏర్పాటు చేశారని వైసిపి పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన డిజిటల్ బుక్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింతల మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రెడ్‌బుక్ పేరిట వైసిపి నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు, అరాచకాలు, వేధింపులు ఎక్కువైపోయాయని తెలిపారు. వైసిపి నాయకులు, కార్యకర్తలను వేధించడమే అజెండాగా కూటమి పాలన సాగిస్తుందని మండిపడ్డారు. ప్రజల సంక్షేమాన్ని, గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసారని విమర్శించారు. మాజీ సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించారని, ఇది కార్యకర్తలకు శ్రీరామరక్షగా ఉంటుం దని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం, పాలకుల ద్వారా వేధింపులు, అన్యాయాలకు గురైన వారు క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ బుక్‌లో తమకు జరిగిన అన్యాయాన్ని నమోదు చేయాలని, దీనిపై ప్రభుత్వం వచ్చిన తర్వాత వేధించిన వారిపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. వేధింపులకు గురి చేసిన వారు ఎంతటి వారైనా, ఎక్కడున్నా తప్పించుకోలేరని, మూల్యం చెల్లించుకోవాల్సిందే హెచ్చరించారు. కూటమి ప్రభుత్వ పాలన పట్ల ఏడాదిన్నర కాలానికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి నెలకొందని, వైసిపి కార్యకర్తలు ఎప్పటికప్పుడు కూటమి పాలకుల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ఎండగట్టాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నీళ్ల భాస్కర్, పులి శివారెడ్డి, అబ్దుల్ కలీమ్, కువైట్ ఇబ్రహీం, చంద్ర, విశ్వనాథ్, చలపతి, సురేష్ కుమార్‌రెడ్డి, సతీష్, యూసఫ్, అమీన్‌పీర్ పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీధర్

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతిలో జరిగిన ఎన్నికలలో ఏకగ్రీకంగా వైస్ ప్రెసిడెంట్‌గా వాల్మీకిపురంకి చెందిన జి.శ్రీధర్ కుమార్ ఎన్నికైనట్లు తెలిపారు. 25 సంవత్సరాల నుండి క్రికెట్ క్లబ్ స్థాపించి క్రికెట్ క్యాంప్స్ చేస్తూ జిల్లాలో క్రికెట్ ఆక్టివిటీస్ చేస్తూ ఉన్నారు. దీనిని గుర్తించి సిడిసిఎ మాజీ ప్రెసిడెంట్ ప్రస్తుతం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్ ఈ అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు అసోసియేషన్ సభ్యులు అందరికీ ధన్యవాదములు తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ ఎన్నికపట్ల, విసిసి సభ్యులు, సీనియర్ క్రీడాకారులు వాల్మీకిపురం వాసులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

విద్యుత్ భద్రతా నియమాలు పాటించాలి : ఎస్‌ఇ

ప్రజాశక్తి - కడప: శక్తికి, విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరూ విద్యుత్ భద్రతా నియమాలను తప్పకుండా పాటించి, ఉత్సవాలను సంతోషంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజినీర్ ఎస్. రమణ కోరారు. మంగళవారం ఆయన తన ఛాంబర్‌లో మీడియాతో మాట్లాడారు. మండపాల వద్ద ఏర్పాటు చేసే లైటింగ్ అలంకరణలు, సౌండ్ సిస్టం, ఇతర విద్యుత్ ఉపకరణాల విషయంలో నిర్వాహకులు అత్యంత అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం కారణంగా భూమిపై తేమ ఎక్కువగా ఉందని ఇటువంటి పరిస్థితుల్లో, చిన్నపాటి అతుకులు ఉన్న, నాణ్యత లేని వైర్లు తీవ్రమైన విద్యుత్ షాక్‌లకు, ప్రమాదాలకు దారితీస్తాయని చెప్పారు. అందుకే నాణ్యమైన, అతుకులు లేని విద్యుత్ తీగలను, ప్రమాణిత ఉపకరణాలను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. ఉత్సవ నిర్వాహకులు విద్యుత్ అధికారులతో పూర్తి సమన్వయంతో పని చేస్తే, ఊరేగింపులు సురక్షితంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

మనం సేవా సంస్థ సేవలు అభినందనీయం : 'సుగవాసి'

ప్రజాశక్తి-రాయచోటి

మనం స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయం, ఆదర్శనీయమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు అన్నారు. మంగళవారం ప్రసాద్ బాబు చేతులమీదుగా మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కొద్దిరోజుల కితం దిగువ ఇందుకూరుపల్లెలో వినాయకుని నిమజ్జనం సందర్భంగా టపాసులు పేలి శివశంకర్ అనే వ్యక్తికి కాలు దెబ్బతిని, ఫాక్చర్ ఎక్కువైనందుకు ఆసుపత్రిలో ఆపరేషన్ నిమిత్తం వారి కుటుంబానికి రూ.50 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ పేదలకు, సామాజిక సేవ చేయాలన్న సంకల్పంతో ముందుకు వచ్చిన 1983 ఎస్ఎస్‌సి విద్యార్థులు మనం స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసి పేద ప్రజల ఆకలి బాధలను తీర్చుతున్నారన్నారు. పట్టణంలోని శుభ కార్యక్రమాల సమయాలలోనూ, గృహాల అవసరానికి మించి తయారు చేసిన భోజనాలను భద్రంగా భద్ర పరచి ఆకలిగన్న వారికి అందచేసే కార్యక్రమం చేపట్టడం మరెంతో మందికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఆసుపత్రులకు వచ్చే బాలింతల సౌకర్యార్థం వేడినీటి సౌకర్యం, ప్రజల సౌకర్యార్థం మినరల్ వాటర్ ను కూడా అందిస్తుండడం గొప్ప విషయమన్నారు. అంతేకాకుండా ఉచిత అంబులెన్స్, వైకుంఠ రథం వాహన సౌకర్యాలును కల్పిస్తుండడంపై మనం సభ్యులకు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మనం సేవా సంస్థ అధ్యక్షుడు యడం ప్రకాష్, సభ్యులు సుగవాసి శ్రీనివాసులు,అశోక్, మన్నేరు రామాంజ నేయులు, బడిశెట్టి రవి, వాకా వాసు, ముని పాల్గొన్నారు.

శివశంకర్‌కు చెక్కును అందజేస్తున్న ప్రసాదబాబు

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.రమణ

మేధో సంపత్తిని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విద్యార్థులు మేధో సంపత్తిని పెంపొందించుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.రమణ తెలిపారు. మంగళవారం పట్టణంలోని సంఘం ఫంక్షన్ హాల్లో పివికె ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ మర్రిపాటి రమేష్ ఆధ్వర్యంలో 2025లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కురుబ విద్యార్థులు, ఉద్యోగులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.రమణ, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిటైర్డ్ గ్రూపు కెప్టెన్ డాక్టర్ పరంధామయ్యగౌడ్, డాక్టర్ చెన్నకేశవులు, రిటైర్డ్ డిగ్రీ లెక్చరర్ ఆదినారాయణ,దండు రామాంజులు వాల్మీకిపురం ఎస్ఐ చంద్రశేఖర్, డాక్టర్ గంగయ్య, రెడ్డెప్ప, కుమార్, మల్లి కార్జున ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో కురుబ విద్యార్థులు అత్యున్నత ప్రమాణాలతో విద్యాభ్యాసం చేసి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఉన్నత స్థితికి చేరుకున్న తరువాత తమను ఆదరించిన తమతోటి సామాజిక వర్గ భావితరాల పిల్లల భవిష్యత్తు కొరకు తమ వంతు సహాయ సప ాకారాలు అందించాలని పిలుపునిచ్చారు. సామాజిక స్పృహతో సమాజాభివృద్ధికి కృషి చేయా లన్నారు. అనంతరం విద్య, ఉద్యోగాలలో ప్రతిభ కనబర్చిన 150 మందికి ప్రతిభా పురస్కా రాలను అందించి, దుశ్శాలువా, మొమెంటో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పివికె ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ మర్రిపాటి రమేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి విశేషంగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బాలకర్ణ, సాంబశివ, శివ, ప్రతాప్ కురబసంఘ నాయకులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సూపర్‌హిట్ అనడం హాస్యాస్పదం : పిసిసి

ప్రజాశక్తి - రాయచోటి: సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సాక్షిగా చెప్పడం హాస్యాస్పదమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటిలో మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలలో ప్రధానమైన హామీలు ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదన్నారు. నిరుద్యోగ యువతకు సంబంధించి ప్రతినెలా నిరుద్యోగ భృతి కింద ఒకొక్కరికి రూ.3 వేలు ఇస్తామని చెప్పారని, ఇప్పటికి 15 నెలలు అవుతున్నా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని వాపోయారు. ఈ 15 నెలల్లో ఒక్కొక్కరికి రూ. 45 వేలు కూటమి ప్రభుత్వం ఎగ్గొట్టిందని రాష్ట్రంలో 20 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారన్నారు. ఈ విధంగా నిరుద్యోగ యువతను కూటమి ప్రభుత్వం నమ్మించి మోసగించిందని మండిపడ్డారు. మహిళలకు రూ.1500, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ముస్లిమ్ మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛను ఇస్తామని చెప్పి మోసగించారన్నారు. ఇప్పటికైనా వట్టి మాటలు కట్టిపెట్టి వచ్చే నవంబర్ ఒకటో తారీకు నుంచి ప్రధానమైన ఈ మూడు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐసిసి మెంబర్ అజ్మతుల్లా, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలా బకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్ఎండి గౌస్, ఫయాజ్, రఫీ, బుల్లెట్ మహబూబ్ బాషా, సృజనా రెడ్డి, రమణమ్మ, బషీర్, దర్బార్, ఖాదీర్, నాగ మునిరెడ్డి, ఉభయదుల్లా, వసీం, భాస్కర్, రాజు, ఖాదర్బాషా, ఇర్ఫాన్, హఫీజుల్లా, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్‌రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

ఎంపీని కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఎపి లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్‌పై విడుదలమైన ఎంపీ మిథున్‌రెడ్డిని మంగళ వారం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డిహరి, జిల్లా బిసి అధ్యక్షుడు సాంబశివ, మండల జనరల్ సెక్రెటరీ సుబ్బారెడ్డి తిరుపతిలో కలిశారు. మండలంలో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. లిక్కర్ స్కాం కేసులో కడిగిన ముత్యంలా నిర్దోషిగా తేలుతారన్నారు. కూటమి ప్రభుత్వం పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా దెబ్బతీయడానికే ఎంపీపై అక్రమ కేసులు బనాయించిందని, చివరికి ధర్మమే గెలిచిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇలాంటి విధానాలను స్వస్తి పలకాలని, లేనిపక్షంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. **తంబళ్లపల్లి :** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై లిక్కర్ స్కాం కేసులో అక్రమ కేసు నమోదు చేసిన కేసులో బెయిల్ రావడంతో వైసిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. వైఎస్ఆర్ సర్కిల్లోని మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ ఎత్తున బాణసంచా పేలుస్తూ నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచిపెట్టి ఆనందాన్ని పంచుకున్నారు. వైసిపి నాయకులు పై అక్రమ కేసులు బనాయిస్తూ చివరికి కార్యకర్తలను సైతం వదలకుండా రెడ్ బుక్ పాలన పేరుతో వేధింపులకు గురి చేయడం ప్రభుత్వం పతనానికి నాంది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సక్రమమైన పాలన సాగిస్తూ పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా నాయకురాలు జ్యోతి, పార్టీ మండల కన్వీనర్ చౌడేశ్వర్ పంచల సంఘం అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులకు కిషోర్‌రెడ్డి, కోటిరెడ్డి శివారెడ్డి, పద్మనాభరెడ్డి, వైస్ ఎంపిపి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

మండల కమిటీ నిర్మాణాలు చేపట్టాలి

ప్రజాశక్తి-కలకడ

ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ నిర్మాణాలను చేపట్టాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌ఛార్జి కోట దానియేల్ తెలిపారు. పీలేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండికోట వెంకటేష్, మండలంలో ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, కమిటీ నిర్మాణ పరిశీలనలో భాగంగా ఈనెల 16న మందాకృష్ణ మాదిగ జిల్లాకు వస్తున్నారని తెలిపారు. కావున పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఉండే ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, సీనియర్, మండల నాయ కత్వం నూతన గ్రామ కమిటీలను వేగవంతం చేసి అతి త్వరలోనే మండల కమిటీ నిర్మాణాలు చేపట్టాలన్నారు. మిగతా మండల నాయకత్వం కూడా నిర్మాణాన్ని వేగవంతం చేసి బలోపేతం చేయాల న్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ కలకడ మండల అధ్యక్షులు వంగిమల్ల హరినాథ, పీలేరు నియో జకవర్గ ఎంఎస్‌పి కో-ఇన్‌ఛార్జి ముదివేటి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు వర్కింగ్ కమిటీ కటారి గంగాధర, వర్కింగ్ కమిటీ వర్ల రెడ్డయ్య, వెంకటేశ్వర, వెంకటరమణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీధర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎస్‌టియు నాయకులు

టెట్‌పై రివ్యూ పిటిషన్ వేయాలని ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి-పుల్లంపేట

టెట్ పరీక్షపై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరుతూ ఎస్‌టియు నాయకులు మంగళవారం ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్మం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌టియు నాయకులు పిల్లి రామకృష్ణ, సయ్యద్‌సర్తాజ్ హుస్సేన్ మాట్లాడుతూ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ నిబంధనల ప్రకారం 2010 నుంచి ఉపాధ్యాయ అర్హత పరీక్ష చట్టం వచ్చిందన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు చట్టం రాక మునుపు కూడా నియమితులైన ఉపాధ్యాయులందరూ అర్హత పరీక్ష ఉత్తీర్ణులు అవ్వాల్సిందేనని లేకుంటే వారిని ఉద్యోగం నుంచి తొలగించడం జరుగుతుందని తీర్పు ఇవ్వడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసేటట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. తెలంగాణ, తమిళనాడు ప్రభుత్వాలు కూడా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ కు వెళ్తున్నాయని ఎపి నుంచి కూడా రివ్యూ పిటిషన్ వేసే విధంగా ప్రభుత్వానికి ఉపాధ్యాయుల సమస్యలు విన్నవించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పకుండా సిఎం, విద్యాశాఖమంత్రి దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా ఉపాధ్యాయ సమస్యలను తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE OF MADANAPALLE

O.E.P.No. 34 OF 2021

O.S.No. 121 OF 2003

M/s. Model Chits Corporation Ltd., Tirupati having it's registered office at 2nd Floor, Model, Housing Panjagutta, Hyderbad -82, A.P. Having among to her branches a branch at 505, Mosque Street, Tirupati, represented by it's Manager/ Foreman G. Sankaraiah, S/o. G. Sankariah, ...Dhr

Vs

T Venkatarathnam died and others. ...Jdrs

1] T.Santosh Kumar Slo. Late T. Venkatarathnam, 5th J.dr.

2] T. Rupa, D/o. T. Venkatarathnam, aged about years, Hindu 6th Jdr:

3] T. Deepa, D/o. T. Venkatarathnam, aged about years, Hindu, 7th Jdr:

4]T. Silpa, D/o. T. Venkatarathnam, aged about years, Hindu, 8th Jdr:

5] T. Suda, D/o. T. Venkatarathnam, aged about years, Hindu, 8th Jdr:

The J.Drs. 5 to 9 are residing at D.No 7-24, Apparao Street, Madanapalle

NOTICE

Please take Notice that the above E.P. is posted to 2.08-2025 for your appearance. You may appear in person or through your Advocate on 07.10. 2025 at 10.30 AM before the Honourable Court, and if you fail to appear in person or through your Advocate failing which the E.P will be decided.

//By Order of the Court//

C. SANJAY KUMAR
Advocate,
MADANAPALLE

IN THE COURT OF I ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION): MADANAPALLE

O.S.No. 290/2016

B.L.Prasad And another. ...Plaintiff

Vs

PasamRajanna @ Adenna (Died) his Legal heirs. ...Defendant

NOTICE TO DEFENDANT NOS.2 TO 4

To,

D-2: C.Reddemma, W/o Subbarayudu, R/at Bali jagadda, Gurramkonda Post & Mandal, Annamayya District

D-3: C.Susheela, W/o Vijay Kumar, R/at Nadella Narappa Street, Madanapalle Town, Annamayya District.

D-4: P.Mahesh, S/o Subbarayudu, R/at Reddys Colony, Madanapalle Town, Annamayya District.

The above matter you Nos.2 to 4 are came on record as Legal Heirs of the deceased Pasam Rajanna for which the above case stands posted to 17-10-2025 for your appearance, hence you have to appear before the above said Court on 17-10-2025 at about 10.30 AM either in person or through your counsel and file your objections if any, failing which the matter will be decide against you as exparte.

//By Order of the Court//

B.ANAND MOHAN,
B.Com, LL.B.,
Advocate for Plaintiffs,
MADANAPALLE

మైనర్ల డ్రైవింగ్‌పై డ్రోన్‌తో ప్రత్యేక డ్రైవ్ : ఎస్‌పి

రాజంపేట : ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎఎస్‌పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే

ప్రజాశక్తి-రాజంపేట

జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ ఉపయోగించడం వంటి ప్రమాదకర అలవాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు రాజంపేట ఎఎస్‌పి మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్ పర్యవేక్షణలో రాజంపేట పట్టణంలో మంగళవారం డ్రోన్ సహాయంతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట అర్బన్ సిఐ బి.నాగార్జున, ఎస్ఐ పి.వెంకటేశ్, పెద్ద సంఖ్యలో పోలీసులు పాల్గొన్నారు. డ్రైవ్ సందర్భంగా పట్టణంలోని ముఖ్య కూడళ్లలో తనిఖీలు నిర్వహించారు. డ్రోన్ కెమెరా సహాయంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తున్న వాహనదారులను గుర్తించి తక్షణమే ఆపి వాహనాలను సీజ్ చేశారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి 60 ద్విచక్ర వాహనాలను మైనర్ల వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. మైనర్ డ్రైవింగ్‌లో పట్టుబడిన చిన్నారుల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. అనంతరం రాజంపేట ఎఎస్‌పి మనోజ్ రామనాథ్ హెగ్డే కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ల చేత వాహనాలు నడపించడం తల్లిదండ్రుల నిర్లక్ష్యమేనని, దీని వల్ల పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. మైనర్ డ్రైవింగ్ కారణంగా ఎటువంటి ప్రమాదం జరిగినా వాహనం ఇచ్చిన తల్లిదండ్రులూ చట్టపరమైన ముద్దాయిలుగా పరిగణించబడతారని స్పష్టం చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ట్రాఫిక్ చట్టాలు, జరిమానాలు, శిక్షలు గురించి వివరించి అవగాహన కల్పించారు. ప్రాణాలు ప్రమాదంలో పడే అలవాట్లకు తల్లిదండ్రులు, ప్రజలు తగినంత జాగ్రత్త వహించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించడం వంటి తప్పిదాలను పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరని" అన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారని, రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు, అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తామని తెలియజేశారు. **నందలూరు :** మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే ఆ వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని ఎస్ఐ ప్రజలను కోరారు. మైనర్‌లు వాహనాలు పట్టుబడితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరిం చారు. **కలకడ :** చిన్నపిల్లలు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ రామాంజనేయులు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కలకడ పోలీసు స్టేషన్‌లో మైనర్ పిల్లల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలను తమ పిల్లలకు నడపడానికి ఇస్తే రూ.15వేలు అపరాదరుసుం వేస్తామన్నారు. చిన్న వయసు గల పిల్లలు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై ప్రాణాలు సైతం పోగొట్టుకునేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. దీనితో చిన్నపిల్లలు వాహనాలు నడపడం వల్ల వారికి డ్రైవింగ్ లైసెన్సులు లేకపోవడం, ఎదురుగా వస్తున్న వ్యక్తులను ఢీకొనడం వల్ల ప్రమాదాలకు గురై ప్రాణాలు కూడా పోయే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ విషయాలను గుర్తించి తల్లిదండ్రులు తమ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఎవరైనా చిన్న పిల్లలకు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, పోలీసు సిబ్బందిపాల్గొన్నారు

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

కలకడ : వాహనదారులు రోడ్డు భద్రత నియమాలుపాటించాలని ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ హంద్రీనీవా కాలువ సమీపంలో వాహనములను తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.ప్రతి వాహనదారులు తప్పక రోడ్డు భద్రత నియమాలు పాటించి వాహనం నడపాలని సూచించినట్లు తెలిపారు.ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని, వాహనములకు సరైన రికార్డులు పొంది ఉండాలని, సూచించినట్టు తెలిపారు.ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పక ధరించాలని సూచించినట్టు తెలిపారు.లారీలు నందు రవాణా చేయు వస్తువులను ప్రభుత్వ నిబంధన మేరకే బరువులు వేసుకొని వస్తువులను తరలించాలని సూచించినట్లు తెలిపారు.అధిక లోడుతో వాహనములు రోడ్డుపై ప్రయాణించినచో వారికి అపరాధ రుసుములు వేయడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, వాహనముల రికార్డు లేకపోతే వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా అపరాధ రుసుములో భారీ స్థాయిలో వేయడం జరుగుతుందని హెచ్చరించినట్లు తెలిపారు.

కలకడ : వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ రామాంజనేయులు

వైభవోపేతంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

పీలేరు : ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న ఆలయ పాలకమండలి సభ్యులు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

మండలంలోని గండబోయనపల్లి కోటలో శ్రీ సత్యమ్మ తల్లి ఆలయంలో తొమ్మిదవ రోజు శ్రీ సత్యమ్మ తల్లి దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ఉదయం సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చన, అభిషేకాలు, విశేష పూజా కార్యక్రమాలు, అలంకరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కంభం నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పులి సత్యనారాయణ రెడ్డి, సద్దల చక్రపాణి, ప్రభాకర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, రమేష్, చంద్రశేఖర్, చిన్నప్పరెడ్డి, హరి, సర్పంచ్ గుర్రప్ప, పూజారి ఉత్తన్న, భక్తులు, విలేకరులు తదితరులు పాల్గొన్నారు. **పీలేరు:** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలోని శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాళమ్మ భక్తులకు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని మంగళవారం పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ కోడి రామకృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు, ప్రధాన ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ పండితులు ప్రత్యేక పూజలు చేసి, అభిషేకం చేయించి తీర్థప్రసాదాలు అందించారు. **మదనపల్లె అర్బన్ :** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా, విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి, కౌన్సిలర్ పచ్చిపాల తులసి, నాగమణి తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి దేవత సతీష్, కోశాధికారి సూరే గిరిధర్, జయం ప్రవీణ్ పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** మల్లయ్య కొండపై వెలసిన శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులతో కిటకిటలాడింది. ఈశ్వరప్ప, మల్లికార్జున స్వామిని, ప్రత్యేక అలంకరణతో అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు. కొండపైన భక్తుల పేరిట పూజలు అభిషేకాలు చేసి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించారు. ఆల యానికి దిగువన ఉన్న వెలుగు మల్లమ్మను పూజారి శేఖర్, విజయనిర్మల ప్రత్యేకంగా అలంకరించారు. **నందలూరు :** శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహిషాసుర మర్దిని అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయంపురోహితులు బండాత్మకూర్ శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, చండీ పారాయణం,నిర్వహించారు. సాయంత్రం స్థానిక బస్టాండు కూడలి నుండి శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం వరకు దున్నపోతును యువజన సంఘం ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాల నడుమ బాణాసంచా పేలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు యంబలూరు నరసింహస్వామి, ఉపాధ్యక్షులు మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు యంబలూరు నరసింహ ప్రసాద్, మంచికంటి నారాయణ, యువ జన సంఘం అధ్యక్షులు భూపాలం సునీల్ కుమార్, ఉపాధ్యక్షులు గెలివి లోకేష్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వాల్మీకిపురం: దుర్గాదేవి అలంకరణలో సత్యమ్మతల్లి

యురేనియం బాధితులకు అండగా ఉంటా

ప్రజాశక్తి - పులివెందుల టౌన్ : యురేనియం బాధితులకు అండగా ఉంటానని, ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ దృష్టికి తీసుకెళతానని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం యురేనియం నిర్వాసిత ప్రాంతాలైన కేకే కొటాల, మబ్బు చింతలపల్లి ప్రజలు టెయిల్ పాండ్ ఎత్తు పెంచడం వల్ల నష్టం కలుగు తుందని, పరిహారం అందించాలని బీటెక్ రవితో కలిసి ఆర్‌డిఒను కోరారు. ప్రజలు ఆరోగ్యపరంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ ప్రాంత ప్రజలకు న్యాయం జరిగేలా అన్ని విధాలా అండగా ఉంటామని బిటెక్ రవి తెలిపారు.కార్యక్రమంలో టిడిపి నాయకుడు శ్రీనాథ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్ : ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొ న్నారు. పులివెందుల టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన ప్రజల వినతులను స్వీకరించారు. ఒకొక్కరి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్నిటిని అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్నిటిని సత్వరమే పరిష్కరించాలని అధికా రులకు సూచించారు. వైసిపి పాలనలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల సమస్యలపై స్పందించిన పాపాన పోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో రాజకీయాలకతీతంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నా మన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు తమ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిసామని హామీ ఇచ్చారు, టిడిపి నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, బాషా, నల్లగారి భాస్కర్‌రెడ్డి, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

తెలుగుగంగ రైతుల్లో వైఎస్ఆర్ చిరస్మరణీయుడు

ప్రజాశక్తి - దువ్వూరు : తెలుగుగంగ రిజర్వాయర్ ఆయకట్టు భూములు సాగు చేసు కుంటున్న రైతుల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడని రైతు సంఘం నాయకులు సంఘన కిషోర్‌కుమార్ రెడ్డి పేర్కొ న్నారు. తెలుగుగంగ రిజర్వాయర్ నుండి నీటిని వదిలి నేటికీ 21 ఏళ్లు పూర్త యిందన్నారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ వద్ద ఉన్న శిలాఫలకాన్ని రైతులతో కలిసి ఆయన సందర్శించారు. తెలుగుగంగ జలాశయం నుండి నీటిని వదిలి నప్పటి నుండి ప్రతి ఏడాది రైతులు మూడు కార్లు పంటలు పండించుకుంటూ సంతోషంగా ఉన్నారన్నారు. గతంలో బోర్లు వేసినప్పటికీ నీరు ఉండేది కాదన్నారు. నేడు ఆ సమస్య ఏ ఒక్క రైతుకూ లేదన్నారు. కార్యక్రమంలో రైతులు రామసుబ్బారెడ్డి, పుల్లారెడ్డి, మాధవరెడ్డి, నన్నే బాషా పాల్గొన్నారు.

ఉల్లి రైతులను తక్షణం ఆదుకోవాలి

ప్రజాశక్తి-చాపాడు

జిల్లాలో ఉల్లి సాగుచేసిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్‌మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కడప జిల్లాలో 20 వేల ఎకరాలకుపైగా ఉల్లిపంట సాగుచే శారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఉల్లిని కొనుగోలు చేయాలని ఆయన కోరారు.

రుణాలను రెన్యువల్ చేసుకోవాలి

ప్రజాశక్తి- ఎర్రగుంట్ల

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని సున్నపురాళ్లపల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మల్లు గోపాల్‌రెడ్డి రైతులను కోరారు. సొసైటీ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘంలో 625 మంది స భ్యులు సుమారు రూ.20 కోట్ల రుణాలు పొందారని తెలిపారు. స్వల్ప, దీర్ఘ కాలి క రుణాలు పొందిన వారు వడ్డీలు చెల్లించి రెన్యువల్ చేసుకోవచ్చని తెలి పారు. త్వరలో కొత్త రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సిఇ శ్రీకాంత్‌రెడ్డి, సభ్యులు లక్ష్మీనారాయణ, వెంకటేష్ పాల్గొన్నారు.

నృత్య పోటీల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వేంపల్లె

యునైటెడ్ స్కూల్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి నృత్య పోటీలలో నారాయణ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి తెలిపారు. జానపద నృత్యాలను ప్రోత్సహించడానికి పులివెందులలో జాతీయ నృత్య పోటీలను ప్రదర్శించినట్లు చెప్పారు. గ్రూప్ డ్యాన్స్‌లో మేఘన ప్రదర్శించిన లంబాడీ నృత్యానికి జాతీయ స్థాయిలో మూడవ స్థానం, సోలో డ్యాన్స్‌లో ముల్ల యాస్మిన్ రెండో స్థానాన్ని దక్కించుకున్నట్లు చెప్పారు. వీరికి ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, ఏపి మార్క్‌ఫెడ్ చైర్మన్ శశిభూషన్‌రెడ్డి బహుమతులు అంద జేశారన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను నారా యణరెడ్డి అభినందించారు.

క్యారమ్స్ పోటీలకు ఎంపీ రఘునాథరెడ్డిని ఆహ్వానిస్తున్న టోర్నమెంట్ నిర్వాహకులు

క్యారమ్స్ పోటీలకు ఎంపీకి ఆహ్వానం

ప్రజాశక్తి - నందలూరు

నందలూరు రైల్వే కేంద్రంలో ఈనెల10వ తేదీ నుంచి ప్రారంభమయ్యే సౌత్ ఇండియా లెవెల్స్ క్యారమ్స్ పోటీలకు రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, నందలూరు ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డిని టోర్నమెంట్ నిర్వాహకులు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరారు. ఎంపీ డబల్ విజేతలకు ప్రథమ బహుమతి రూ.40వేలు తాను అందిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు కరీముల్లా ఖాన్, టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచడమే లక్ష్యం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

పిల్లల్లో శాస్త్రీయత పెంచడమే చెకుముకి లక్ష్యమని చెకుముకి ఎడిటోరియల్ బోర్డ్ మెంబర్ యుగంధర్ పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయి చెకుముకి ప్రశ్నాపత్రాల వర్క్‌షాప్ రెండు రోజులు స్థానిక జెవివి కార్యాలయంలో నిర్వహించారు. ఐదు జిల్లాల నుంచి రిసోర్స్ పర్సన్ వచ్చారు. రెండవ రోజు మంగళవారం యుగంధర్ మాట్లాడుతూ చెకుముకి సంబరాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ఆలోచన విధానంలో తార్కికత మెరుగుపడుతుందన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి శివరాం మాట్లాడుతూ 35ఏళ్లుగా 8,9,10 తరగతుల విద్యార్థులకు వివిధ స్థాయిలలో వారి సామర్థ్యాన్ని వెలికి తీసే ప్రయత్నం చెకుముకి ద్వారా చేస్తున్నామన్నారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తవ్వా సురేష్ మాట్లాడుతూ ఈ సంబరాలలో సైంటిస్టులతో విద్యార్థుల ముఖాముఖి చర్చల ద్వారా వారిలో సైన్స్ పట్ల అభివృద్ధి పెరుగుతుందన్నారు. ప్రయోగాల ద్వారా ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించడం అలవడుతుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాలచైతన్య, మహేందర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, జిలాని బాషా, మాదాల రాము, సునీత, జిల్లా గౌరవ సలహాదారులు గోపీనాథ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు సుబ్బయ్య, జెవివి నాయకులు తిరుమల కొండు, అల్లాబకాష్, మురళి గుప్తా, శివనాథ్ పాల్గొన్నారు.

వికలాంగులకు గృహోపకరణాలు వితరణ

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

ప్రముఖ వ్యాపారవేత్త కొర్రపాటి కిరణ్ కుమార్ జన్మది నోత్సవ సందర్భంగా మంగళవారం వికలాంగుల కమ్యూనిటీ భవనంలో దివ్యాం గులకు గృహోపకరణాలు అందజేశారు. కిరణ్ తండ్రి విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి కొర్రపాటి ప్రభాకర్ బర్త్ డే కేక్ కట్ చేసి దివ్యాంగ చిన్నారులకు పంపిణీ చేశారు. అనంతరం కిరణ్ ఆర్థికసాయంతో 30 మంది దివ్యాంగులకు కొర్రపాటి ప్రభాకర్ స్టీల్ క్యారియర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, కార్యదర్శి ఆర్.వెంకట సుబ్బయ్య, సంఘ కార్యవర్గ సభ్యులు సునీల్ పాల్గొన్నారు.

సచివాలయ నూతన కమిటీలు ఏర్పాటు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు సంబంధించి జాయింట్ యాక్షన్ కమిటీ మైలవరం, పెద్దముడియం మండలాల నూతన కమిటీలను ఏర్పాటు చేసినట్లు జిల్లా జేసీ కన్వీనర్ పెద్ద మస్తాన్ తెలిపారు. మంగళవారం మస్తాన్ ఆధ్వర్యంలో జమ్మలమడుగులో సమావేశం నిర్వహించారు. మైలవరం మండలానికి సంబంధించి గ్రామ వార్డు సచివాలయ మండల ప్రెసిడెంట్‌గా ఎస్.నిషార్ అహ్మద్, జనరల్ సెక్రెటరీగా టి.కళ్యాణ వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్.ఎం.డి దిలీప్, కమిటీ మెంబర్స్‌గా సి.గురు గోవర్ధన్(బెస్త వేముల). పి.రవితేజా రెడ్డి(దొమ్మర నంద్యాల), ఎస్.సుభహాన్ (తొర్రివేముల), ఎస్.నాగలక్ష్మి(దొమ్మర నంద్యాల), ఎస్.బి.విష్ణు మోహన్‌రెడ్డి(వద్దిరాల)ని ఎన్నుకున్నారు. పెద్దముడియం మండలానికి సంబంధించి గ్రామ వార్డు సచి వాలయ జేసీ ప్రెసిడెంట్‌గా ఎం.హెచ్. ప్రసాద్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీగా డి.చంద్రశేఖర రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పి.లక్ష్మీ నాగేంద్ర, కమిటీ మెంబర్స్‌గా జి.విష్ణువర్ధన్ (భీమగుండం), టి.సతీష్‌కుమార్ (పాలూరు). కె.రాముశ్రీనాథ్ (జంగాలపల్లి), కె.విష్ణువర్ధన్ (పెద్దపసుపుల-2), రాము (పెద్ద పసుపుల-1), ఎం.ఈశ్వర్ (సుద్ధపల్లి), కె.మల్లికార్జున (పెద్దముడియం), ఎస్.సునీల్ కుమార్ (గుండ్లకుంట), పి.రాజ్యలక్ష్మి ఎన్నికయ్యారు.

పెట్రోలు, డీజిల్, గ్యాస్‌పై జిఎస్‌టి తొలగించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

పెట్రోలు,టీజర గ్యాస్‌పై జిఎస్‌టి తొలగిస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయని సిపిఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిఎస్‌టి తగ్గించాం.. పండగ చేసుకోండి అని ప్రజలకు తెలపండి అని రాష్ట్రా ల్లో ఉన్న పార్టీలకు కేంద్ర ప్రభుత్వం చెబుతోందన్నారు. ఈనెల 16న కర్నూలు, నంద్యాలలో పర్యటనకు ప్రధాని వచ్చే సందర్భంగా పెట్రోలు, డీజిల్, గ్యాస్‌పై జిఎస్‌టి ఎత్తివేస్తారని, రా ష్ట్రానికి ప్రత్యేకహోదా కల్పి స్తామని, కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని, రాయలసీమకు బుం దేల్ ప్యాకేజీ ఇస్తామని ప్రకటించాలన్నారు. లేని పక్షంలో వీటిపై ఆందోళన చేపడు తామని హెచ్చరిం చారు. సుం దరయ్య నగర్ కార్యదర్శి శేఖర్, డివైఎఫ్ఐ కార్యదర్శి విశ్వనాథ్ పాల్గొ న్నారు.

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి - ఖాజీపేట

దసరా శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా మంగళవారం దు ర్గాష్టమి పర్వది నాన్ని ఘ నంగా నిర్వహించార. కన్యకా పర మేశ్వరి అమ్మవారి ఆలయం, స్థానిక అగ్రహారం శివా ల యంలో అమ్మవారిని ప్రత్యే కంగా అలంకరించారు. బోసి రెడ్డిపల్లెలోని పోలేరమ్మ అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోపిరెడ్డి పెద్దిరెడ్డి, ఉదయభాస్కర్‌రెడ్డి అన్న ప్రసాద వితరణ చేశారు. పరిసర గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు.

క్రైం కార్నర్

ఐదుగురు పేకాటరాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు మదనపల్లి ఒకటవ పట్టణ సిఐ మహ్మద్ రఫీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం స్థానిక బుగ్గ కాలువలో పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు డిఎస్‌పి మహేంద్రకు సమాచారం రావడంతో తమను అప్రమత్తం చేశారన్నారు. డిఎస్‌పి ఆదేశాలతో తమ సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరంపై దాడులు జరిపి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలపారు. పట్టుబడిన పేకాట రాయుళ్ల వద్ద రూ.17,950 నగదు, ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.ఎపి గేమింగ్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.